తి.మొ.(3-5-8)పాశురములో "ప్రవహించుచున్న చల్లని, అందమైన నదీజలాలతో నిండిన ఉత్తర దిక్కున ఉన్న తిరుమలయందు వేంచేసియున్న స్వామి యొక్క అనేక తిరునామములను కీర్తిస్తూ, జల్పిస్తూ, అభక్తులైన ఇతరులు పిచ్చివారని పిలుస్తున్నా,.. అనేక గ్రామాలు ప్రవేశిస్తూ-ప్రవేశించక, లోకులు పరిహసించేట్లు నిలచి, తిరిగి, మరింత అభినివేశంతో నృత్యం కూడా చేసేవారు.... నిత్యసూరులచే సేవింపబడతారు" అంటూ తెలియచేస్తున్నారు ఆళ్వార్లు.




తి.మొ.(3-5-9)పాశురములో "నిత్యసూరిసంసేవ్యుడు, సర్వలోకస్వామి అయిన పరమాత్మను గురించి స్థిరముగా మనసున యోగసాధన చేసి,.. ఆ స్వామిని తమతో సమానంగా తలచే కైవల్యార్థులు తప్ప మిగిలిన వారందరూ భగవద్గుణములయందు అవగాహించాలని తలంచి, ప్రయత్నించి, ఆడుట-పాడుటయే చేయవలసిన పని " అంటూ ఆత్మానుభవకాములను ఉద్దేశించి, భగవతత్త్వాన్ని కాదని అల్పశుఖాన్ని కోరుతున్నారే అని విచారిస్తున్నారు ఆళ్వార్లు.



AADI

















ANAITHULAKUKUM PIRANAI

THIRUVENGADATHU ENDAI
























PASURAM 8,9

15-9-2021





# THIRUVAIMOZHI 3-5 MOYMA



VAMANA JAYANTHI SUBHAKANKSHA LU

తి.మొ.(3-5-10)పాశురములో
"పుణ్య-పాప కర్మలకు, వాటి
ఫలములైన స్వర్గనరకములకు..
కారణమయినవానిని,
దివ్యమణివర్ణుని,
వాత్సల్యపరిపూర్ణమైన ఎర్రని
తిరునేత్రముల కల పుణ్డరీకాక్షుని,
నిత్యసూరి ఉపకారకుని...
ఏకాంతమైన మనసున ఉంచి,
హృదయం కరిగి, లేచి, నృత్యము చేసి,
మన దురభిమానమును, సిగ్గును
వదలి, అజ్ఞానమును విడచి, పరవశులై
స్తుతించండి" అంటూ ఉద్బోధిస్తున్నారు
ఆళ్వార్లు.

తి.మొ.(3-5-11)పాశురములో
"పరమాత్మయే ప్రాప్య-ప్రాపకాలు
అని నమ్మిన భాగవతులను
దిద్దుబాటు చేసి, వారిచే కైంకర్యం
స్వీకరించగలవాడు, నిండైన
కళ్యాణగుణములు కలవాడు,
ఆశ్రితులను విడువని అచ్యుతుడు,
నిత్యసూరులకు ఉపకారకుడు అయిన
స్వామిని సమీపించిన...
సమృద్ధమైన తోటలచే చుట్టబడిన
చల్లనైన సంపద కలిగిన
కురుకాపురి నిర్వాహకులైన స్వామి
శఠకోపమునులు అనుగ్రహించిన
సాటిలేని వేయిపాశురాలలో ఈ
పది పాశురాలు... భగవద్గుణకీర్తన,
నృత్యాదులకు అడ్డుగా నిలచిన
క్రూరమైన పాపములను భస్మము
చేయును" అంటూ ఫలశ్రుతిని కృప
చేస్తున్నారు ఆళ్వార్లు.

## PASURAM 10,11

## SEMKANMALINAI






























Chinnajeeyar.org

Antaryami (God within)
Archa murthi (God as D






AADI, PAADI


## 17-9-2021

# 3-6 శెయ్యతామరై

# BOMMALA NALAIRAM





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










3-6 SEYYATAAMARAI

PADMAJA AMMA GARIKI DASOHAM






ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*1. శెయ్య తామరై క్కణ్ణనాయ్ । ఉలగేజుం* ఉండ అవన్ కండీర్ ।
వైయం వానం మనిశర్ దైవం । మర్ట్రుంమర్ట్రుం   మర్ట్రుం ముర్ట్రుమాయ్ ॥
శెయ్య శూజ్* శుడర్  జ్ఞానమాయ్ । వెళి ప్పట్టివై ప్పడైత్తాన్ । పిన్నుం
మొయ్ కొళ్ శోది ఓడాయినాన్ । ఒరు మూవ రాగియ మూర్తియే ॥ (2)  3176
2.  మూవరాగియ మూర్తియై । ముదల్ మూవర్క్కు ముదల్వన్ తన్నై ।
శావం ఉళ్ళన నీక్కువానై । తడం కడల్ కిడందాన్ తన్నై ॥
దేవ దేవనై తెన్ ఇలంగై । ఎరి ఎజ* చ్చెర్ట్ర విల్లియై ।
పావ నాశనై పంగయ త్తడం కణ్ణనై । ప్పరవు మినో ॥
3. పరవి వానవర్ ఏత్త నిన్ర । పరమనై పరంజోదియై ।
కురవైకోత్త  కుజ*గనై । మణి వణ్ణనై క్కుడ క్కూత్తనై ॥
అరవ మేరి అలై కడల్ అమరుం । తుయిర్ కొండ అణ్ణలై ।
ఇరవు నన్ పగలుం విడాదు। ఎన్రుం ఏత్తుదల్ మనం వైమ్మినో ॥
4. వైమ్మి నుం మనత్తు ఎన్రు । యాన్ ఉరైక్కిన మాయవన్ శీర్మై యై ।
ఎమ్మనోర్ గళ్ ఉరైప్పదు ఎన్ । అదునిర్క్క నాడొరుం ॥ వానవర్
తమ్మై ఆళు మవనుం । నాన్ముగనుం శడైముడి అణ్ణలుం ।
శెమ్మై యాల్ అవన్ పాద పంగయం । శిందిత్తు ఏత్తి తిరివరే ॥
5. తిరియుం కార్ట్రోడు అగల్ విశుంబు । తిణింద మణ్ కిడంద కడల్ ।
ఎరియుం తీయోడు ఇరు శుడర్  దైవం । మర్ట్రుం మర్ట్రుం ముర్ట్రుమాయ్ ॥
కరియ మేనియిన్  శెయ్య తామరై క్కణ్ణన్  । కణ్ణన్ విణ్ణోర్ ఇరై ।
శిరియుం పల్ కరుం కుంజి । ఎంగళ్ శుడర్ ముడి అణ్ణళ్ తోర్ట్రమే ॥
6. తోర్ట్ర క్కేడవై ఇల్లవన్  ఉడై యాన్ । అవన్ ఒరు మూర్తియాయ్ ।
శీర్ట్ర త్తోడు అరుళ్ పెర్ట్రవన్ । అడిక్కీజ్* పుగ నిన్ర శెంగణ్ మాల్ ॥
నార్ట్ర తోర్ట్ర చ్చువై ఒలి । ఉరల్ ఆగినిన్ర । ఎం వానవర్
ఏర్ట్రైయే అన్రి । మర్ట్రొరువరై యానిలేన్  ఎజు* మైక్కుమే ॥
7. ఎజు* మైక్కుం ఎనదా విక్కుం । ఇన్నముదత్తినై ఎనదు ఆరుఇర్ ।
కెజు*మియ కదిర్ చ్చోదియై । మణి వణ్ణనై క్కుడక్కూత్తనై ॥
విజు*మియ అమరర్ మునివర్  విజుం*గుం । కన్నర్ కనియినై ।
తొజు*మిన్ తూయ మనత్తరాయ్ । ఇరైయుం నిల్లా తుయరంగళే ॥

8. తుయరమే తరు తున్బ విన్బ వినై గళాయ్ । అవై అల్లనాయ్ ।
ఉయర నిరదు ఓర్ శోదియాయ్ । ఉలగేజుం* ఉండు ఉమిజం*దాన్ తన్నై ॥
అయర వాంగుం నమన్ తమర్కు । అరువంజినై అచ్చుదన్ తన్నై ।
దయర దర్కు మగన్ తన్నై అన్రి । మర్ట్రిలేన్ తంజ మాగవే ॥
9. తంజ మాగియ తందై తాయొడు । తానుమాయ్ అవై అల్లనాయ్ ।
ఎంజలిల్ అమరర్ కుల ముదల్ । మూవర్ తం ఉళ్ళుం ఆదియై ॥
అంజి నీర్ ఉలగత్తుళ్ళీర్ గళ్ । అవ నివన్ ఎన్రు కూజే*న్మిన్ ।
నెంజినాల్ నినై ప్పాన్ యవన్ । అవనాగుం నీళ్ కడల్ వణ్ణనే ॥
10. కడల్ వణ్ణన్ కణ్ణన్ । విణ్ణవర్ కరుమాణిక్కం ఎనదారు యిర్ ।
పడ అర వినణై క్కిడంద । పరం శుడర్ పండు నూర్ట్రువర్ ॥
అడవరుం పడై మంగ । ఐవర్ కట్టాగి వెం శమత్తు । అన్రు తేర్ -
కడవియ పెరుమాన్ కనై కజ*ల్ । కాణ్బదు ఎన్రు కొల్ కణ్ గళే ॥
*11. కణ్ గళ్ కాండర్కు అరియనాయ్ । కరుత్తుక్కు నన్రుం ఎళియ నాయ్ ।
మణ్ కొళ్ జ్ఞానత్తు ఉయిర్ కెల్లాం । అరుళ్ శెయ్యుం వానవ రీశనై ॥
పణ్ కొళ్ శోలై వజు*ది నాడన్ । కురుగై క్కోన్ శడ గోపన్ శొల్ ।
పణ్ కొళ్ ఆయిరత్తు ఇప్పత్తాల్ । పత్తర్ ఆగ క్కూడుం పయలుమినే ॥ (2) 3186





**THIRUVAIMOZHI 3-6**
**SEYYATAAMARAI**



శెయ్యతామరై పదికంలో
అవతారిక: భగవత్కైంకర్యము అందరికీ సమానమై ఉండగా, కొందరికి స్వామి సౌలభ్యాది గుణములు తెలియక, పరమాత్మను అనాదరిస్తున్నారని తలచి... అర్చావతారంలో వేంచేసిన సర్వేశ్వరుని సౌలభ్యగుణాన్ని వారికి చెప్పి, ఆ అర్చామూర్తిని ఆరాధించి, తరించమని ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(3-6-1)పాశురంలో "ఎర్రని తామరలను పోలిన తిరునేత్రములు కలవాడు,.. సప్తలోకాలను ఆరగించినవాడు,.. భూమి, ఆకాశం, మనుష్యులు, దేవతలు, మిగిలిన స్థావరములు, పంచభూతాలు, మహదాది వికారముల సృష్టికి కారణమయినవాడు,.. కాంతివంతమై వ్యాపించుచు, ప్రకాశించు జ్ఞానస్వరూపుడయి, ఈ సమస్త పదార్ధములను సృజించినవాడు,.. తేజోమయ దివ్యతిరుమేని కలవాడు,.. అద్వితీయమైన మూడు రూపములు కలవాడు" అంటూ సకలలోకేశ్వరుడైన స్వామి వైభవం అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.














**RAMA, SITA, RAVANA**








**THAMARAI**

**ARCHAMURTHI**





















**AVATHARIKA, PASURAM 1**

**20-9-2021**



**VATAPATRASAI**






**THIRUVAIMOZHI 3-6 SEYYATAAMARAI**

**PASURAM 2,3**

శెయ్యతామరై పదికంలో
తి.మొ.(3-6-2)పాశురంలో "బ్రహ్మరుద్రేంద్రులను శరీరముగా కలవాడు, ప్రధానమైన ఆ ముగ్గురికీ కారణభూతుడు, వారి శాపములను పోగొట్టువాడు, విశాలమైన క్షీరసాగరంలో శయనించిన ఆ దేవదేవుడు, దక్షిణదిక్కునున్న లంకను అగ్ని ప్రజ్వలింపచేసి నశింపచేసిన విల్లు కలవాడు, పాపనాశకుడు, పుణ్డరీకాక్షుడు అయిన ఆ శ్రీరామచంద్రుని క్రమం తప్పి అయినా స్తుతించండి" అంటూ ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.



తి.మొ.(3-6-3)పాశురంలో "నిత్యసూరులచే చక్కగా స్తుతింపబడే మహిమాన్వితుడు, పరజ్జోతిస్వరూపుడు, రాసలీలావిహారుడు, మణివర్ణుడు, కుంభనృత్యం చేసేవాడు, ఆదిశేషుని అధిరోహించి, తరంగములచే శబ్దించు క్షీరసాగరమున చేరి నిదురిస్తున్న ఆ స్వామిని విలక్షణంగా రేయింబవళ్ళు విడువక నిత్యము స్తుతించుట యందు మనసునుంచండి" అంటూ సౌలభ్యానికి పరాకాష్ట అయిన శ్రీకృష్ణపరమాత్మని ఆశ్రయించమని ఉద్భోదిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.












**VISHNU**



**RAMA, KRISHNA**



**INDRA**








**PADMAJA AMMA GARIKI DASOHAM**



PICS COLLECTION: ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR













**THIRUVAIM OZHI 3-6 SEYYATAAM ARAI**


**PASURAM 4,5,6**

శెయ్యతామరై పదికంలో
తి.మొ.(3-6-4)పాశురంలో "ఆశ్చర్యకర చేష్టితములు చేసే ఆ స్వామి కళ్యాణగుణములను మీ మనసున ధ్యానించండి అని భక్తి పారవశ్యంలో ఉన్న నేను చెప్పుట ఎందుకు, అది అటుంచితే...
ప్రతి దినము దేవతలు, దేవాధిపతియైన ఇంద్రుడు, చతుర్ముఖుడు, జటాధారియైన రుద్రుడు ఆర్జవంతో ఆ స్వామి శ్రీపాదపద్మములను ధ్యానిస్తూ, స్తుతిస్తూ, తిరుగుతారు" అంటూ సర్వేశ్వరుని సౌశీల్యగుణాన్ని తెలియచేస్తున్నారు ఆళ్వార్లు.




**NARSIMHA**

తి.మొ.(3-6-5)పాశురంలో "తిరిగే గాలి, విశాలమైన ఆకాశము, ధృఢమైన భూమి, స్థిరమైన సముద్రము, ప్రజ్వలించే అగ్ని, ప్రకాశించే సూర్యచంద్రులు, దేవతలు, మిగిలిన మనుష్యులు, తిర్యక్కులు, తక్కినవన్నీ అయిన ఆ నీలమేఘశ్యాముడు, పుణ్డరీకాక్షుడు, నిత్యసూరి నిర్వాహకుడు,.. ఉంగరాలు తిరిగిన, నల్లని, ఒత్తైన కేశపాశముకలవాడు, ఉజ్వలకిరీటధారి అయిన మా శ్రీకృష్ణ పరమాత్మయే సులభుడైన అవతారము" అంటూ జగదాకారంగా ఉన్న స్వామి దర్శనాన్ని ఆనందిస్తున్నారు.



తి.మొ.(3-6-6)పాశురంలో "ఉత్పత్తి-వినాశము లేనివాడు, స్వామియైనవాడు, అద్వితీయమైన సాటిలేని రూపం కలవాడు,.. కోపంతో (హిరణ్యకశిపుని పట్ల) పాటు, అనుగ్రహాన్ని పొందిన ప్రహ్లాదుడు తన శ్రీపాదములను చేరునట్లు ఎర్రని తిరునేత్రములు కల వ్యామోహశీలి,.. నిత్యసూరులకు, మాకూ కూడ శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములు అయిన శ్రియఃపతిని తప్ప వేరొకరిని నేను ఎప్పుడూ ఆశ్రయించను" అంటూ ఉద్ఘాటిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.










**PANCHABUTHALU, SUN, MOON**







MAJA AMMA RIKI SOHAM

PICS COLLECTION: ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

**KANNAN, UDAIYAVAN,SEMKANMAAL,**





**THIRUVAIMOZHI 3-6 SEYYATAAMARAI**

శెయ్యతామరై పదికంలో
తి.మొ.(3-6-7)పాశురంలో "ఎల్లప్పుడూ నా ఆత్మకు భోగ్యమైన అమృతము వంటివాడు, నా ఆత్మతో పరిపూర్ణంగా కలిసి ఉజ్వలమైన తేజస్సు కలవాడు, మణివర్ణుడు, కుంభనృత్యం చేసేవాడు, ఉత్కృష్టమైన దేవతలు-మునులు అనుభవించు చక్కెరతో కూడిన పండు వలె భోగ్యభూతుడైన కణ్ణన్ ని పరిశుద్ధమనసుతో సేవించండి, కొంచెం కూడా దుఃఖములు/పాపములు నిలవవు" అంటూ

తి.మొ.(3-6-8)పాశురంలో "దుఃఖమునే ఇచ్చే పుణ్యాపాపరూపకర్మలకు నిర్వాహకుడు, ఆ కర్మలకు వశం కానివాడు, సర్వపదార్ధాలకు అతీతుడై నిలచిన అద్వితీయ నిరవధిక తేజోస్వరూపుడు, సప్తలోకాలను తనలో ఉంచి కాపాడి-తిరిగి సృష్టించువాడు, మోహించునట్లు ప్రాణములను లాగుచున్న యమభటులకు తిరుగులేని విషం అయినవాడు, అచ్యుతుడు, దశరథనందనుడు అయిన శ్రీరామచంద్రుని తప్ప ఇతరులను రక్షకులుగా కలవాడను కాను" అంటూ ఉద్ఘాటిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




**DASRATHA' SON RAMA**


**ACHYUTHA**








**VATAPATRASAI**






**PASURAM 7,8**







**BIRTH N DEATH**

**MANIVANNAN, KUMBHA NARTHAKUDU**

**KRISHNA**




**VISHNU NOUKA**


**PADMAJA AMMA GARIKI DASOHAM**



PICS COLLECTION: ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



Divyadesam.com
Visit
Swamy Nammazhwar, Maran, Nammazhwar,...



**THIRUVAIMOZHI 3-6 SEYYATAAMARAI**

**PASURAM 9**

పరమాత్మ ఎక్కడుంటాడు? పరమపదములోని వైకుంఠనారాయణుడు ప్రధానమా? మన తిరువారాధన పెరుమాళ్ ప్రధానమా?!!!

శెయ్యతామరై పదికంలో
తి.మొ.(3-6-9)పాశురంలో "ఓ లోకులారా! రక్షకులైన తల్లి-తండ్రి-తాను అయినవాడు, వాటికంటే మిగిలిన సర్వవిధబంధువు అయినవాడు, భగవదనుభవములో సంకోచము లేని నిత్యసూరులకు నిర్వాహకుడు, త్రిమూర్తులలో ప్రధానుడు అయిన ఆ శ్రియఃపతిని-అర్చామూర్తిని చూసి వారు-వీరగునా అని భయపడి, సందేహించకండి, మీ మనసుచే ధ్యానింపబడు సముద్రవర్ణుడే అర్చామూర్తి అని విశ్వసించండి" అంటూ ఈ పదికానికి ఉయిర్పాట్టు అయిన ఈ పాశురంలో ఉద్ఘాటిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.







**ARCHAMURTHI**



**NITYASURULU**






**NEEL KADAL VANNAN**





**JARASANDA**

**AKRURA**



Jarasandha - Wikipedia
Visit





**PADMAJA AMMA GARIKI DASOHAM**



PICS COLLECTION: ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



THIRUVAIMOZHI 3-6
SEYYATAAMARAI

PASURAM 10, 11

భగవత్ భక్తి సిద్ధించాలంటే ఏమి కావాలి?ఆళ్వార్లు ఏమి చూడాలని కోరుకుంటున్నారు?!!
మనకు పరమాత్మ పట్ల భక్తివిశ్వాసాలు కలగాలంటే మనం ఏం చేయాలి?

శెయ్యతామరై పదికంలో
తి.మొ.(3-6-10)పాశురంలో "నిత్యసూరులకు నీలమాణిక్యమైనవాడు, పడగలు కల ఆదిశేషునిపై పవళించిన నిరవధిక తేజోరూపుడు, సముద్రవర్ణుడైన శ్రీకృష్ణుడే నా నిండు ప్రాణము. పూర్వము కౌరవులు నూరుగురై బాధింపవచ్చెడి సేన నశించునట్లు.. పంచపాండవులకి రక్షకుడై.. క్రూరమైన యుద్ధమందు ఆనాడు రథము నడిపిన ఆ పరమాత్మ యొక్క శబ్దించు శ్రీపాదములను కనులారా దర్శించుట


తి.మొ.(3-6-11)పాశురంలో "కన్నులతో చూడలేనివాడు, మనసుకు మిక్కిలి సులభుడు, భూమిపైనున్న జీవులందరినీ అనుగ్రహించు నిత్యసూరినిర్వాహకుడైన శ్రియఃపతిని గురించి.. శబ్దించు తోటలు కల 'తిరువఱ్ఱుతి' అనే ప్రాంతమున ఉన్న కురుకాపురి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన గానరూపమైన వేయిపాశురములలో ఈ పది పాశురములు అభ్యసించుట చేత భక్తులు కావచ్చును" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




PASURAM 11





ARTHAPANCHAKAM




DEVOTEES OF VISHNU
















PANDAVAS





PASURAM 10

KADAL VANNAN,KARU MANIKKAM,SESHASAI,PARAMJYOTHI SWARUPUDU



25-9-2021


PADMAJA AMMA GARIKI DASOHAM



PICS COLLECTION: ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR







KANAI KAZHAL ( PADHAMULU)






ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 3-7 పయిలుమ్

# BOMMALA NALAIRAM





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










3-7 PAYILUM

PADMAJA AMMA
GARIKI
DASOHAM






PICS COLLECTION : ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

## తిరువాయి మొజి*          3 వ పత్తు - 7. పయిలుం (3187- 3197)

*1. పయిలుం శుడరొళి మూర్తియై । పంగయ క్కణ్ణనై ।
పయిల ఇనియ । నం పార్కడల్ శేరంద పరమనై ॥
పయిలుం తిరు ఉడై యార్ । యవరేలుం అవర్ కండీర్ ।
పయిలుం పిరప్పు ఇడై తోరు । ఎమ్మై ఆళుం పరమరే ॥ (2)   3187
2. ఆళుం పరమనై క్కణ్ణనై । ఆజి* ప్పిరాన్ తన్నై ।
తోళుం ఓర్ నాంగుడై । తూ మణివణ్ణన్ ఎమ్మాన్ తన్నై ॥
తాళుం తడ క్కైయుం కూప్పి । ప్పణియు మవర్ కండీర్ ।
నాళుం పిరప్పిడై తోరు । ఎమ్మై ఆళుడై నాదరే ॥
3. నాదనై జ్ఞాలముం వానముం ఏత్తుం । నరుం తుజా*య్
పోదనై । పొన్ నెడుం శక్కరత్తు । ఎందై పిరాన్ తన్నై ॥
పాదం పణియ వల్లారై । ప్పణియ మవర్ కండీర్ ।
ఓదుం పిరప్పిడై దోరు । ఎమ్మై ఆళుడై యార్ గళే ॥
4. ఉడై ఆరంద ఆడైయన్ । కండి కైయన్ ఉడై నాణినన్ ।
పుడై ఆర్ పొన్ నూలినన్ । పొన్ ముడియన్  మర్ట్రుం పల్ గలన్ ॥
నడైయా ఉడై త్తిరునారణన్ । తొండర్  తొండర్ కండీర్ ।
ఇడై యార్ పిరప్పిడై తోరు । ఎమక్కు ఎం పెరుమక్కళే ॥
5. పెరు మక్కళ్ ఉళ్ళవర్ తం । పెరుమానై । అమరర్ గట్కు
అరుమై ఒజి*య । అన్రార్  అముదు ఊట్టియ అప్పనై ॥
పెరుమై పిదర్ట్ర వల్లారై । పిదర్ట్రు మవర్ కండీర్ ।
వరుమైయుం ఇమ్మైయుం । నమ్మై అళిక్కుం పిరాక్కళే ॥
6.  అళిక్కుం పరమనై క్కణ్ణనై । ఆజి* ప్పిరాన్ తన్నై ।
తుళిక్కుం నరుం కణ్ణి । తూ మణి వణ్ణన్ ఎమ్మాన్ తన్నై ॥
ఒళి క్కొండ శోదియై । ఉళ్ళత్తు కొళ్ళు మవర్ కండీర్ ।
శలిప్పిన్రి ఆండు ఎమ్మై । శన్మ శన్మాంతరం కాప్పరే ॥
7. శన్మ శన్మాంతరం కాత్తు । అడియార్  గళై కొండుపోయ్ ।
తన్మై పెరుత్తి । తన్ తాళిణై క్కీజ్* కొళ్ళుం అప్పనై ॥
తొన్మై పిదర్ట్ర వల్లారై । పిదర్ట్రు మవర్ కండీర్ ।
నన్మై పెరుత్తు ఎమ్మై । నాళ్ ఉయ్య క్కొళ్  గిన్ర నంబరే ॥
8. నంబనై జ్ఞాలం పడై త్తవనై । త్తిరు మార్వనై ।
ఉంబర్ ఉలగినిల్ యార్క్కుం । ఉణర్ వరియాన్  తన్నై ॥
కుంబి నరకర్  గళ్ । ఏత్తువరేలుం అవర్ కండీర్ ।
ఎం పల్ పిరప్పిడై తోరు । ఎం తొజు* కులం తాంగళే ॥
9. కులం తాంగు శాదిగళ్ । నాలిలుం కీజ్* ఇజిం*దు । ఎత్తనై
నలందా నిలాద । శండాల శండాళర్  గళ్  ఆకిలుం ॥
వలం తాంగు శక్కరత్తు అణ్ణల్ । మణి వణ్ణర్కు ఆళెన్రు ఉళ్
కలందార్ । అడియార్ తం అడియార్ । ఎం అడిగళే ॥
10. అడియారంద వైయం ఉండు । ఆలిలై అన్న వశం శెయ్యుం ।
పడి ఆదుమిల్ కుజ*వి ప్పడి । ఎందై పిరాన్ తనక్కు ॥
అడియార్ అడియార్ తం । అడియార్ అడియార్ తమక్కు ।
అడియార్ అడియార్ తం । అడియార్ అడియోంగళే ॥

*11.  అడియోంగు నూర్ట్రువర్  వీయ । అన్రు ఐవర్కు అరుళ్ శెయిద
నెడియోనై । తెన్ కురుగూర్  । చడగోపన్ కుర్ట్రేవల్ గళ్ ॥
అడియారంద ఆయిరత్తుళ్ । ఇవై పత్తు అవన్ తొండర్ మేల్
ముడివు । ఆరక్కర్ కిర్ కిల్ । శన్మం శెయ్యామై ముడియుమే ॥ (2)  3197





**THIRUVAIMOZHI 3-7PAYILUM**

భగవత్ భక్తి ప్రధానమా?
భగవత్ భక్తులయందు భక్తి ప్రధానమా??!

పయిలుమ్ పదికంలో
అవతారిక: "పరమాత్మ యొక్క దివ్యతిరుమేని సౌందర్యమును, గుణవైభవాన్ని, దివ్య చేష్టితములను అనుగ్రహిస్తూ, అట్టి శ్రియఃపతికి దాసులైన వారిపట్ల ప్రావణ్యం కలిగి ఉండాలి, వారి సంబంధం కలవారికి దాసులమైనా చాలు అంటూ భాగవత శేషత్వమే మనకు కావలసినది" అని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



Pillai Lokacharya - Wikipedia Visit




Thirumangai Azhwar Visit











GODHA DEVI

KUMBHA NRUTYHYAM




BHARATHALWAN





5 Special Things of Shri Ram's brother Shatrughan ... Visit





RAM, LAKSHMAN, BHARATH SATRUGHNA

SKY LADDER












SATRUGHNA



HariHarji: Vinay Patrika: Shatrughan Stuti [40] Visit



In Ramayana, what is the role of Dashrath's fourth... Visit

PADMAJA AMMA GARIKI DASOHAM, 🙏



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR,


**AVATHARIKA**

**27-9-2021**



BHAGAVATHA GOSHTHI







# THIRUVAIMOZHI 3-7 PAYILUM

పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-1)పాశురంలో "నిరవధిక తేజోమయమైన దివ్యతిరుమేని కల పుణ్డరీకాక్షుని, ఆశ్రయించినవారికి భోగ్యభూతుడై, మనకొరకై క్షీరసాగరమున పవళించిన పరాత్పరుని ఆశ్రయించుట.. అనే సంపద కలవారు ఎట్టివారైనా సరే, వారే కదండీ! వచ్చే ప్రతి జన్మయందు మమ్ములను దాసులుగా స్వీకరించు గొప్పవారు" అంటూ భాగవత సంబంధమే సహజమైనది, భగవత్ సంబంధము- ఆ స్వామి గుణములను ఈ భాగవతులు కీర్తించుట వలనే కలిగినది అని భాగవత వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





kazhiyur varadan's blog Visit
SREEPADA THEERTHAM




PARAMANAI











Zee News Vis
Lord Ram and Lakshman's



VIBHISHANA



GAJENDRALWAN

PASURAM 1








PANKAJA NETRUDU



kazhiyur varadan's blog Visit
Glory of the great Acharyar "Swami Thirukachchi Nam...




Swami Kooraththazhwan Visit



W · Wikipedia
Thiruppaan Alvar ·








THIRUVAIMOZHI 3-7 PAYILUM

మనం ఏ విధంగా నమస్కారం చెయ్యాలి? ఎవరికి చెయ్యాలి??
అనన్యగతిత్వము, ఆకిఞ్చన్యము అంటే ఏమిటి???

పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-2)పాశురంలో "మనల్ని పరిపాలించే పరాత్పరుడు, సులభుడైన శ్రీకృష్ణుడు, చక్రధారి అయిన ఉపకారకుడు, అద్వితీయమైన సాటిలేని నాలుగు భుజములు కల స్వచ్ఛమైన మణివంటి వర్ణము కలవాడు, అయిన నా స్వామిని.. కాళ్ళు-చేతులు జోడించి నమస్కరించినవారే.. ప్రతిజన్మయందును.. అందులో ప్రతిరోజునూ మనలను పరిపాలించే నాథులు సుమండీ!"అని సర్వేశ్వరుని అవయవశోభకు వశపడిన భాగవత వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

















NAMASKARAM










VALI, SUGREVA



DROUPADI

PRAHALAD





KAMADHENUVU



UGRASENA





CHAKRADHARI





PASURAM 2

29-9-2021








# THIRUVAIMOZHI 3-7 PAYILUM

భాగవతుల మధ్య అసూయ-ద్వేషాలు ఉండవచ్చా?
తోటి భాగవతులతో ఎలా నడచుకోవాలి??




పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-3)పాశురంలో "భూమ్యాకాశాలలోని వారిచే స్తుతింపబడే నాథుడు, పరిమళభరిత తులసిమాలాలంకృతుడు, స్పృహణీయమై నిరవధిక భోగ్యమైన చక్రము ధరించిన ఉపకారకుడు అయిన నా స్వామి యొక్క శ్రీ పాదములను ఆశ్రయించినవారికి నమస్కరించువారు (భగవత్ భక్తుల దాసులు) కదా! శాస్త్రములలో చెప్పబడిన జన్మలన్నింటిలోను మమ్ములను పరిపాలించువారు" అంటూ ఆ వనమాలికి వశపడిన భాగవతుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.













TULASIMALANKRUTHUDU




UPAKARAKUDU ,CHAKRADHARI

SRIPADHALU



PASURAM 3







# THIRUVAIMOZHI 3-7 PAYILUM

ప్రయోజనాంతరపరులను కూడా ఆదరించే స్వామి గొప్పా?
ఆ స్వామిని ఆశ్రయించినవారు గొప్పా??
వారికి దాసులైనవారా???

పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-4)పాశురంలో "నడుమునందు చేరియున్న పీతాంబరము, కంఠాభరణాలు, కటిసూత్రం ధరించినవాడు, ఒకప్రక్కచేరియున్న సువర్ణ యజ్ఞోపవీతం కలవాడు, బంగారు కిరీటధారి, పలు ఆభరణాలు కల ఆ శ్రీమన్నారాయణుని యొక్క భక్తుల భక్తులు కదా! నిరంతరమైన జన్మలన్నింటిలోనూ మనకు ప్రభువులు" అంటూ ఆ శ్రియఃపతి యొక్క ఆభరణశోభకు ఈడుపడిన భక్తులకు శేషభూతులైనవారి వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-7-5)పాశురంలో "గొప్పవారైన నిత్యసూరులకు అధిపతి, ఇన్ద్రాది దేవతలకు శ్రమతీరేలా ఆనాడు (క్షీరసాగరమథన అనంతరం) అమృతమును ఆరగింపచేసిన ఉపకారకుని యొక్క ఔదార్యాన్ని.. ప్రీతితో క్రమం తప్పి పలవరించేవారిని - ప్రీతి అతిశయంతో అనుసంధించువారు ఇహపరలోకాలలోనూ మనలను రక్షించే ఉపకారకులు" అంటూ  ప్రయోజనాంతరపరులకు కూడా వారి కోరికలు తీర్చే స్వామియొక్క ఔదార్యానికి వశపడిన భాగవతులకు- దాసులైన వారి వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

PASURAM 4, 5

CHAKRAVARTHI THIRUMAGANAAR



NAARANAN


MADHAVUDU







GEETHACHARYUDU





APPANAI



NITYASURULU








MOHINI AVATAR








VADUGANAMBI








KRISHNA WITH GOPIKALU



THIRUVENGADAMUDAIYAN







The Hindu
Sree Padmanabhaswamy
Visit
















# THIRUVAIMOZHI 3-7 PAYILUM

మనలను జన్మపరంపరలో పడకుండా రక్షించేది ఎవరు?
పంచాగ్ని విద్య అంటే ఏమిటి?
అర్చిరాది మార్గం నిత్యస్మరణీయమా?


పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-6)పాశురంలో "చేతనులను రక్షించే పరాత్పరుడు, అతి సులభుడైన శ్రీకృష్ణుడు, చక్రధారియైన ఉపకారకుడు, తేనెలూరె తులసిమాలాలంకృతుడు, స్వచ్ఛమైన మణివంటి వర్ణం కలవాడు, నిరవధిక తేజోరూపుడైన నా స్వామిని మనసున నిలుపుకున్నవారు కదా! చలించకుండా పరిపాలించి మనలను జన్మపరంపర నుండి కాపాడేవారు" అంటూ ఆ శ్రియఃపతి యొక్క సౌందర్యాదులను అనుభవించు భక్తుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-7-7)పాశురంలో "జన్మపరంపర నుండి కాపాడి దాసులను తీసుకునిపోయి స్వరూపజ్ఞానాన్ని కలిగించి, తనయొక్క పాదద్వంద్వము క్రింద దాస్యమును స్వీకరించు స్వామి యొక్క ఉపకారమును... ప్రీతితో క్రమము తప్పి పలవరించు వారిని గురించి... ప్రేమతో అనుసంధించువారే కదండీ! మనకు "భాగవతశేషత్వము" అనే మంచి సంపదను పొందింపచేసి ఎల్లప్పుడు తరింపచేయు విశ్వసనీయులు" అంటూ స్వామియొక్క ఉపకారమునకు వశపడిన భాగవతులకు- దాసులైన వారి వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.













**నవరంధ్రాలు**

మానవుని శరీరములో బాహ్యముగా 9 రంధ్రములు ఉంటాయి.వీటినే నవరంధ్రాలు అని అంటారు.

| | |
|---|---|
| కళ్ళు | - 2 రంధ్రము |
| ముక్కు | - 2 రంధ్రములు |
| నోరు | - 1 రంధ్రము |
| చెవులు | - 2 రంధ్రములు |
| పాయువు | - 1 రంధ్రము |
| మూత్ర విసర్జన ద్వారము | - 1 రంధ్రము |





# ARCHIRADHI MARGAM




# PASURAM 6,7







THIRUVAIMOZHI 3-7 PAYILUM

తి.మొ.(3-7-8)పాశురంలో
"రక్షకుడని విశ్వసింపబడువాడు,
జగత్తును సృష్టి చేసినవాడు,
ఊర్ధ్వలోకాలలో ఉన్నవారు ఎంత
జ్ఞానవంతులైనప్పటికీ తన వైభవం
తెలుసుకొనుటకు దుర్లభమైనవాడు
అయిన ఆ శ్రియఃపతిని
స్తుతించిన వారే కదండీ! వారు
కుంభీపాకనరకంలో ఉన్నప్పటికీ..
మాకు అన్ని జన్మలయందును
నమస్కరింప దగిన వంశము కలవారు"
అంటూ ఆ పరమాత్మ యొక్క
శ్రియఃపతిత్వమునకు వశపడిన భక్తుల
వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి
నమ్మాళ్వార్లు.




KANNAN





NARAKAM

తి.మొ.(3-7-9)పాశురంలో
"సంతానములకు ఆధారభూతులైన
బ్రాహ్మణాది జాతులు నాలుగింటిలోను
క్రింద అయి, ఎంతమాత్రము జ్ఞానము
లేని నిహీనులకంటే నిహీనులైననూ,...
'తన కుడిశ్రీహస్తమందు చక్రమును
ధరించిన మణివర్ణుడైన ఆ స్వామికి
దాసులము'.. అని మనసారా
ఎవరైతే తలచెదరో.. వారి దాసులకు
దాసులే మాకు ప్రభువులు" అంటూ
చక్రధారి అయిన స్వామియొక్క
సౌందర్యమునకు వశపడిన
భగవద్భక్తుల వైభవాన్ని కృప
చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

VARAPATRASAI



INDRA' S SON JAYANTHA




KAKASURA






MADHAVUDU





SRIYAHPATI

PASURAM 8,9













# THIRUVAIMOZHI 3-7 PAYILUM




తి.మొ.(3-7-10)పాశురంలో "తన శ్రీపాదములందు ఇమిడిన భూమిని ప్రళయకాలంలో ఆరగించిన సాటిలేని మౌగ్ధ్యంతోనున్న వటపత్రశాయి, తనకు ఉపకారకుడైన ఆ స్వామి... యొక్క భక్తుల దాసుల.. దాసుల ... చివరి హద్దునున్న దాసులకు మేము దాసులము" అంటూ ఆ శ్రియఃపతి యొక్క అఘటితఘటనా సామర్ధ్యమునకు వశపడిన భక్తుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-7-11)పాశురంలో "సుప్రతిష్ఠితముగా వేరూనుకుని పెరిగిన నూరుగురు కౌరవులు నశించేవిధంగా, ఆనాడు పంచపాండవులను అనుగ్రహించిన సర్వాధికుడైన ఆ స్వామిని గురించి... దక్షిణాన ఉన్న తిరుకురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు అంతరంగకైంకర్యరూపంగా అనుగ్రహించిన.. పరిపూర్ణపాదబంధంతో (వ్యాకరణపరంగా) కూడిన వేయిపాశురములలో.. 'భగవద్భక్తులకు దాసులమని తెలిపే' ఈ పది పాశురములు పూర్తిగా మనసారా అధ్యయనం చేస్తే, తదీయశేషత్వ ప్రతిబంధకమైన జన్మ అనే సంసారబంధమును నశింపచేస్తుంది" అంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.







PASURAM 10, 11

# 3-8 ముడియానే

# BOMMALA NALAIRAM










ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA







3-8 MUDIYAANE

PADMAJA AMMA GARIKI DASOHAM







ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

**తిరువాయి మొజి*** 3 వ పత్తు - 8. ముడియానే (3198- 3208)

*1. ముడియానే । మూ ఉలగుం తొజు*దు ఏత్తుం శీర్
అడియానే । ఆజ్* కడలై కడైందాయ్ । పుళ్ ఊర్
కొడియానే ॥ కొండల్ వణ్ణా । అండ త్తుంబరిల్
నెడియానే । ఎన్రు కిడక్కుం । ఎన్ నెంజమే ॥ (2) 3198
2. నెంజమే నీళ్ నగరాగ । ఇరుంద ఎన్
తంజనే । తణ్ ఇలంగైక్కు । ఇరైయై చెత్ర
నంజనే ॥ జ్ఞాలం కొళ్వాన్ । కురళాగియ
వంజనే । ఎన్ను మెప్పోదుం । ఎన్ వాశగమే ॥
3. వాశగమే ఏత్త అరుళ్ శెయ్యుం । వానవర్ తం
నాయగనే । నాళ్ ఇళం తింగళై । కోళ్ విడుత్తు ॥
వేయగంపాల్ వెణ్ణెయ్ తొడు ఉండ । ఆనాయర్
తాయవనే । ఎన్రు తడవుం । ఎన్ కైగళే ॥
4. కైగళాల్ ఆర । తొజు*దు తొజు*దు ఉన్నై।
వైగలుం మాత్తిరై పోప్పదుం । ఓర్ వీడిన్రి ॥
పైకొళ్ పాంబేరి । ఉరై పరనే । ఉన్నై
మెయ్ కొళ్ళ క్కాణ । విరుంబు మెన్ కణ్ గళే ॥
5. కణ్ గళాల్ కాణ । వరుంగొల్ ఎన్రు ఆశైయాల్ ।
మణ్ కొండ వామనన్ । ఏర మగిజుం*దు శెల్ ॥
పణ్ కొండ పుళ్ళిన్ । శిరగు ఒళి పావిత్తు ।
తిణ్ కొళ్ళ ఓర్కుం । కిడందు ఎన్ శెవిగళే ॥
6. శెవిగళా లార । నిన్ కీర్తి క్కని ఎన్నుం
కవిగళే । కాలప్పణ్ తేన్ । ఉరై ప్పత్తుర్ట్ర ॥

పువి ఇన్మేల్ । పొన్నెడుం శక్కరత్తు ఉన్నై యే ।
అవి విన్రి ఆదరిక్కుం । ఎన దావియే ॥
7. ఆవియే ఆరముదే । ఎన్నై ఆళుడై ।
తూవి ఆం పుళ్ ఉడైయాయ్ । శుడర్ నేమియాయ్ ॥
పావియేన్ నెంజం । పులంబ ప్పలకాలుం ।
కూవియుం కాణ పెర్టేన్ । ఉన కోలమే ॥
8. కోలమే తామరై కణ్ణదు । ఓర్ అంజన
నీలమే । నిన్రు ఎనదావియై । ఈర్ గిన్ర
శీలమే ॥ శెన్రు శెల్లాదన । మున్నిలాం
కాలమే । ఉన్నై ఎన్నాళ్ । కండు కొళ్వనే ॥
9. కొళ్వన్ నాన్ మావలి । మూవడి తాఎన్ర
కళ్వనే । కంజనై వంజిత్తు । వాణనై
ఉళ్వాన్ మై తీర ॥ ఓరాయిరం తోళ్ తుణిత్త ।
పుళ్ వల్లాయ్ । ఉన్నై ఎంజాన్రు పొరుందు వనే ॥
10. పొరుందియ మా మరుది నిడై పోయ । ఎం
పెరుంద గాయ్ । ఉన్ కజ*ల్ కాణియ । పేదుర్ట్ర ॥
వరుంది నాన్ । వాశగ మాలై కొండు । ఉన్నైయే
ఇరుం దిరుందు । ఎత్తనై కాలం పులంబు వనే ॥
*11. పులంబు శీర్ । పూమి అళంద పెరుమానై ।
నలం కొళ్ శీర్ । నల్ కురుగూర్ శడగోపన్ ॥ శొల్
వలం కొండ ఆయిరత్తుళ్ । ఇవైయుం ఓర్ పత్తు ।
ఇలంగు వాన్ । యావరుం ఏరువర్ శొన్నాలే ॥ (2) 3208





# THIRUVAIMOZHI 3-8 MUDIYAANE

ముడియానే పదికం పాశురముల అనుసంధానం.
అవతారిక: శెయ్యతామరై(3-6)లో పరమాత్మను కనులారా దర్శించాలనే ఆళ్వార్ల కోరిక - పయిలుమ్(3-7) లో భాగవతుల సహవాసంచేత మిక్కిలి అధికమై, ఆ స్వామిని సేవించకుండా ఉండలేక.. సకలేంద్రియాలతో శ్రియఃపతిని అనుభవింపకోరి, అది లభింపక ఈ తి.మొ.లో దుఃఖపడుతున్నారు ఆళ్వార్లు.









తి.మొ.(3-8-1)పాశురంలో "కిరీటధారీ! ముల్లోకాలు నమస్కరించి-స్తుతించే గుణవైభవం కల శ్రీపాదములు కలవాడా! లోతైన సముద్రమును చిలికినవాడా! గరుడాళ్వార్లను వాహనంగా, ధ్వజముగా కలవాడా! నీలమేఘశ్యాముడా! అణ్డములోనున్న బ్రహ్మాది దేవతల కంటే గొప్పవాడా!... అంటూ నా మనసు నిన్నే తలుస్తూ శిథిలమవుతున్నది" అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇‍♀️




AVATHARIKA ,PASURAM 1















THIRUVAIMOZHI
3-8 MUDIYAANE

ముడియానే తి.మొ.లో
తి.మొ.(3-8-2)పాశురంలో "మనస్సే గొప్పనగరంగా చేసుకుని వేంచేసియున్న నా ఆపత్సఖుడా! చల్లని లంకానగరానికి అధిపతియైన రావణుని అంతం చేసిన విషము వంటి శ్రీరామచంద్రమూర్తీ! భూమిని తీసుకొనుటకై (బలి చక్రవర్తి వద్ద నుండి) వామనుడయిన వంచకుడా! అంటూ ఎల్లప్పుడూ నా వాక్కు నిన్నే అనుసంధిస్తున్నది" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(3-8-3)పాశురంలో "నా వాక్కు నిన్ను స్తుతించు విధంగా అనుగ్రహించిన నిత్యసూరినిర్వాహకుడా! బాలచంద్రుని తేజస్సు అంతటా విస్తరింపచేసి (నీ దరహాసంతో), వెదురు గుడిసెలలో ఉన్న వెన్నను దొంగిలించి ఆరగించిన గోపాలురకు తల్లివంటివాడా! అంటూ నా చేతులు నిన్ను వెతుకుచున్నవి" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-8-4)పాశురంలో "విశాలమైన పడగలు గల ఆదిశేషునిపై నిత్యవాసము చేయుచున్న పరాత్పరుడా! చేతులతో పరిపూర్ణంగా నిన్ను నమస్కరించి - నమస్కరించి, ప్రతి దినమూ ఒక్క క్షణము కూడా వదలక, నిన్ను ప్రత్యక్షంగా సేవించాలని నా నేత్రములు ఆశపడుచున్నవి" అంటూ విన్నవిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.










PASURAM 2,3,4








# THIRUVAIMOZHI
# 3-8 MUDIYAANE




SWAMI NAMMALWAR



3-8 MUDIYAANE





PANCHENDRIYALU

VISHNU

PASURAM 5, 6, 7

ముడియానే తి.మొ.లో
తి.మొ.(3-8-5)పాశురంలో "ఓ శ్రియఃపతీ! కనులారా చూసేవిధంగా వేంచేస్తావనే ఆశతో.. భూమిని స్వీకరించిన వామనుడు అధిరోహించగా, ప్రీతితో సంచరించే గరుడుని యొక్క సుస్వరయుక్తమైన సామగానము వంటి రెక్కల చప్పుడును స్మరించి, నా చెవులు పరవశంతో ధృఢముగా ధ్యానించుచున్నవి" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-8-6)పాశురంలో "చెవులారా మధురమైన నీ కీర్తిని ప్రతిపాదించే కవిత్వములను కాలానుకూలరూపమైన రాగమనెడి తేనెయందు చక్కగా కలిపి అనుభవించి, ఈ భూమ్మీదే బంగారం వంటి విశాలమైన చక్రాన్ని ధరించిన నిన్నే ఎడతెగక ఆదరిస్తుంది నా ప్రాణము" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



Facebook
Sriranga Arangam - Just a look.. Srirangam Arayar...
Visit

తి.మొ.(3-8-7)పాశురంలో "నా ప్రాణమా! పూర్ణమైన అమృతము వంటి భోగ్యభూతుడా! నన్నేలువాడా! అందమైన రెక్కలు గల గరుడుని వాహనంగా కలవాడా! ఉజ్వలమైన చక్రము కలవాడా పాపాత్ముడను... నా మనసు నీపై ఆశపడి చిరకాలమ నుండి పిలచిననూ నీ దివ్యమజ్గళ విగ్రహాన్ని సేవించలేకపోతున్నాను " అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



VENUGANAM





Pinterest
Devaki | Krishna, Mother
Visit









VAMANA AVATAR, CHAKRADHARI, GARUDALWAN, VISHNU







13-10-2021



# THIRUVAIMOZHI 3-8 MUDIYAANE







కాలాన్ని శాసించేవారెవరు?
మనం ఎవరిని ఆశ్రయిస్తే పరిపూర్ణ రక్షణ లభిస్తుంది??

ముడియానే తి.మొ.లో
తి.మొ.(3-8-8)పాశురంలో "పరమసుందరుడా! పద్మనేత్రుడా! అంజనము వంటి శ్యామల తిరుమేని కలవాడా! స్థిరముగా ఉండి నా ఆత్మను చీల్చుతున్న సుశీలుడా! భూత-భవిష్యత్-వర్తమాన కాలాలకు నిర్వాహకుడా! నిన్ను ఎప్పుడు సేవించెదనో!" అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(3-8-9)పాశురంలో "*నేను స్వీకరిస్తాను మహాబలీ! మూడడుగులివ్వు* అన్న వంచకుడా! కంసుని వంచించినవాడా! బాణాసురుని మనోబలము నశించేలా సాటిలేని వేయి భుజములను ఛేదించిన గరుడవాహనుడా! నిన్ను ఎప్పుడు పొందెదను?" అంటూ పరితపిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.








PADMANETRUDA



SRIYAHPATI


PASURAM 8,9

18-10-2021




# THIRUVAIMOZHI 3-8 MUDIYAANE


SWAMI NAMMALWAR



3-8 MUDIYAANE



VISHNU



PANCHENDRIYALU



ముడియానే తి.మొ.లో
తి.మొ.(3-8-10)పాశురంలో "ఒద్దికగా చేరియున్న మద్దివృక్షముల మధ్యనుండి వెళ్ళి (నిన్ను) మాకు అందించిన గొప్పవాడా! నీ శ్రీపాదపద్మములను సేవించాలనే కోరిక కలిగి (అది తీరక) దుఃఖంతో నేను వాఙ్మాలికను ధరించి ఉండి-ఉండి ఎంతకాలమని నిన్ను పిలిచేది?" అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(3-8-11)పాశురంలో "పొగడతగిన కళ్యాణగుణములు కలవాడు! భూమిని కొలిచిన గొప్పవాడు అయిన శ్రియఃపతిని గురించి తపించే గొప్ప ఆర్తిని కల విలక్షణులైన.. ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన.. శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన (ప్రతిపాదన)సామర్థ్యం కల వేయిపాశురాలలో అద్వితీయమైన ఈ పది పాశురములు ఎవరు అనుసంధించినా.. ప్రకాశించే పరమపదాన్ని అధిరోహించెదరు" అంటూ ఫలశృతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

VAMANA AVATAR



PARAMPADAM



PASURAM 10, 11



Wikipedia
Nalakuvara - Wikipedia
Visit



Visit

DAMODARA




SRI PADHALU















20- 10- 2021

# 3-9 శొన్కాల్ విరోదమ్

# BOMMALA NALAIRAM





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










3-9 SONNALVIRODHAM

PADMAJA AMMA
GARIKI
DASOHAM





PICS COLLECTION

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

**తిరువాయి మొజి***　　3 వ పత్తు - 9 శొన్నాల్ విరోదం (3209- 3219)

*1. శొన్నాల్ విరోదం ఇదు । ఆగిలుం శొల్లువన్ కేణ్మినో ।
ఎన్నావిల్ ఇన్ కవి । యానొరు వర్కుం కొడుక్కిలేన్ ॥
తెన్నా దెనా వెన్రు । వండు మురల్ తిరువేంగడత్తు ।
ఎన్నా నై ఎన్నప్పన్ । ఎంబెరుమాన్ ఉళనాగవే ॥ (2) 3209


2. ఉళనాగవే ఎణ్ణి । తన్నై ఒన్రాగ త్తన్ శెల్వత్తై ।
వళనా మదిక్కుం । ఇమ్మా నిడత్తై కవిపాడి ఎన్ ॥
కుళనార్ కజ*ని శూజ్* । కణ్ణన్ కురుంగుడి మెయిమ్మైయే ।
ఉళనాయ ఎందైయై । ఎందై పెమ్మా నై ఒజి*యవే ॥
3. ఒజి*వు ఒన్రిల్లాద । పల్ ఊజి* తోరూజి* నిలావ । పోం
వజి*యై తరుం । నంగళ్ వానవర్ ఈశనై నిర్క ప్పోయ్ ॥
కజి*య మిగ నల్ల । వాన్ కవి కొండు పులవీర్ గాళ్ ।
ఇజి*య క్కరుది । ఓర్ మానిడం పాడల్ ఎన్నావదే ॥
4. ఎన్నావదు ఎత్తనై నాళైక్కు పోదుం । పులవీర్ గాళ్ ।
మన్నా మనిశరై ప్పాడి । పడైక్కుం పెరుం పొరుళ్ ॥
మిన్నార్ మణిముడి । విణ్ణవర్ తాదైయై ప్పాడినాల్ ।
తన్నాగవే కొండు । శన్మం శెయ్యా మైయుం కొళ్ళుమే ॥
5. కొళ్ళుం పయన్ ఇల్లై । కుప్పై కిళర్ తన్న శెల్వత్తై ।
వళ్ళల్ పుగజం*దు । నుం వాయ్ మై ఇజ*క్కుం పులవీర్ గాళ్ ॥
కొళ్ళ కురై విలన్ । వేండిర్తెల్లాం తరుం కోదిల్ । ఎన్
వళ్ళల్ మణి వణ్ణన్ తన్నై । క్కవిశొల్ల వమ్మినో ॥
6. వమ్మిన్ పులవీర్ । నుం మెయ్ వరుత్తి క్కై శెయిదు ఉయ్ మ్మినో ।
ఇమ్మన్ ఉలగినిల్ శెల్వర్ । ఇప్పోదు ఇల్లై నోక్కినోం ॥
నుం ఇన్ కవికొండు । నుమ్ ను మిట్టా దైవం ఏత్తినాల్ ।
శెమ్మిన్ శుడర్ ముడి । ఎన్ తిరు మాలుక్కు చ్చేరుమే ॥
7. శేరుం కొడై పుగజ్* । ఎల్లై ఇలానై । ఓరాయిరం
పేరు ఉడైయ పిరానై అల్లాల్ । మర్ట్రు యాన్ గిలేన్ ॥
మారియనై యగై । మాల్వరై ఒక్కుం తిణ్ తోళ్ ఎన్రు ।
పారిల్ ఓర్ పర్ట్రైయై । పచ్చై ప్పశుం పొయ్ గళ్ పేశవే ॥
8. వేయిన్ మలిపురై తోళి । పిన్నైక్కు మణాళనై ।
ఆయ పెరుం పుగజ్* । ఎల్లై ఇలాదన పాడిప్పోయ్ ॥
కాయం కజి*త్తు । అవన్ తాళిణై క్కీజ్* పుగుం కాదలన్ ।
మాయ మనిశరై । ఎన్ శొల్ల వల్లేన్ ఎన్ వాయ్ కొండే ॥
9. వాయ్ కొండు మానిడం పాడ వంద । కవియే నల్లేన్ ।
ఆయ్ కొండ శీర్ వళ్ళల్ । ఆజి* ప్పిరాన్ ఎనక్కే ఉళన్ ॥

శాయ్ కొండ ఇమ్మైయుం శాదిత్తు । వానవర్ నాట్టైయుం ।
నీ కండు కొళ్ ఎన్రు । వీడుం తరుం నిన్రు నిన్రే ॥
10. నిన్రు నిన్రు పలనాళ్ ఉయిక్కుం । ఇవ్వుడల్ నీంగి ప్పోయ్ ।
శెన్రు శెన్రు ఆగిలుం కండు । శన్మం కజి*ప్పాన్ ఎణ్ణి ॥
ఒన్రి ఒన్రి ఉలగం పడైత్తాన్ । కవియాయి నేర్కు ।
ఎన్రు మెన్రుం ఇని । మర్ట్రొరువర్ కవి ఏర్కుమే ॥
*11. ఏర్కుం పెరుం పుగజ్* । వానవర్ ఈశన్ కణ్ణన్ తనక్కు ।
ఏర్కుం పెరుం పుగజ్* । వణ్ కురుగూర్ చడగోపన్ శొల్ ॥
ఏర్కుం పెరుం పుగజ్* । ఆయిరత్తుళ్ ఇవైయుం ఓర్ పత్తు ।
ఏర్కుం పెరుం పుగజ్* । శొల్ల వల్లార్కు ఇల్లై శన్మమే ॥ (2) 3219





వినేవారికి ఇష్టమున్నా లేకపోయినా హితవు చెప్పాలా!!?
మనం ఎవరిని స్తుతించాలి?
ఎవరి మీద కవిత్వం చెప్పాలి??

శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో
అవతారిక: గత తి.మొ. ముడియానేలో ఆళ్వార్లు తమ సకలేంద్రియాలతో పరమాత్మని అనుభవించాలని ఆశపడి, అది తీరక దుఃఖంతో తన బాధను చెప్పుటకు సంసారలవైపు చూడగా... అందరూ విషయవాసనలలో మునిగి, భగవద్విముఖులై ఉండడాన్ని, అన్యులను కీర్తించడాన్ని చూసి,.. ఈ తి.మొ.లో తన బాధను మరచి, సర్వేశ్వరుని కీర్తించాలి... ఆ శ్రియఃపతి విషయమై కవిత్వం చెప్పాలి అని సంసారులకు ఉపదేశం చేస్తున్నారు.











మలైయప్పస్వామి - తిరుమల


తి.మొ.(3-8-1)పాశురంలో "చెబితే మీకిష్టముండదు, అయినా చెబుతున్నాపు వినండి... తెన్నాతెనా (తందానా తానా) అని తుమ్మెదలు శబ్దించే వేంకటాచలమందున్న శ్రీనివాసుడు.. నా దిగ్గజము, నాకు ఉపకారకుడు, నాకు స్వామి ఉండగా... నా నాలుకపై ఉన్న మధురమైన కవిత్వం వేరెవరికీ ఉపయోగించను" అంటూ ఉద్బోధిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
























AVATHARIKA, PASURAM 1


21-10-2021

# THIRUVAIMOZHI 3-9 SONNALVIRODHAM

SWAMI NAMMALWAR








అశాశ్వతమైన మనిషినో, అంతకంటే అశాశ్వతమైన
అతని ఐశ్వర్యాన్నో కీర్తించాలా?
గొప్పదైన కవిత్వం గొప్పదైన పరమపదమిచ్చే
శ్రియఃపతి పరంగా కదా చెప్పాలి!

శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో




తి.మొ.(3-9-2)పాశురంలో "కొలనులచే నిండియున్న, పొలములతో చుట్టబడిన, విశాలమైన మనోహరమైన తిరుక్కురుఙ్గుడిలో వాస్తవముగా(తన గుణములు ప్రకాశించు విధముగా) వేంచేసియున్న నాకు ఉపకారకుడు, నా కులనాయకుడైన సర్వేశ్వరుని తప్ప,... (శాశ్వతంగా)ఉన్నవానిగానే పరిగణించి, తనను ఒకనిగా (స్వతంత్రునిగా) తలచి, తన సంపద గొప్పదిగా భావించే ఈ మానవజాతిని గురించి కవిత్వం పాడి ఏమి ప్రయోజనమ్?" అంటూ ఉద్బోధిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






తి.మొ.(3-9-3)పాశురంలో "ఏ విచ్ఛేదమూ లేక అనేక కల్పములు అనుభవించునట్లు వెళ్ళే (అర్చిరాది)మార్గమును ఇచ్చే మనయొక్క నిత్యసూరినాయకుడు ఉండగా, పోయి మిక్కిలి అధికమైన గొప్పతనం కల కవితలను తీసుకుని జ్ఞానవంతులైన మీరు స్వరూపహాని కలిగేలా ఒక మనుష్యుని స్తోత్రము చేయుటచే ఏమి ప్రయోజనమ్?" అంటూ ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇‍♀️






PASURAM 2,3




22-10- 2021











THIRUVAIMOZHI 3-9
SONNALVIRODHAM

PASURAM 4,5

ఇవ్వడంలో ఉండే ఆ మూడుదోషాలేమిటి?ఇవ్వడంలో దోషాలే లేనివాడు, కొఱత లేనివాడు ఎవరు? సర్వేశ్వరుని కీర్తిస్తే లభించే ఆ రెండు ఫలితములు ఏమిటి?


శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో
తి.మొ.(3-9-4)పాశురంలో "ఓ పండితులారా! అస్థిరులైన మనుష్యులను కీర్తించి పొందే గొప్పదైన(మీ దృష్టిలో) ధనముచేత ఏం ప్రయోజనం వస్తుంది? వచ్చినా ఎన్నాళ్ళకు సరిపోతుంది? తేజోపూర్ణమైన కిరీటం కలవాడు, నిత్యసూరులకు నిర్వాహకుడైన ఆ శ్రియఃపతిని కీర్తించిన యెడల తనతో సమానం చేసి(సారూప్య, సామీప్య, సాయుజ్య, సాలోక్య మోక్షమిచ్చి), జన్మ రాహిత్యాన్నిఅనుగ్రహిస్తాడు" అంటూ ఉద్బోధిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-9-5)పాశురంలో "ఓ కవులారా! మీ వాక్కులను ధారపోసి.. కుప్పను కలియపెట్టినట్లు సంపన్నులను- ఉదారులని కొనియాడడం వలన మీరు పొందే ప్రయోజనమేమీ లేదు... ఇవ్వడంలో కొరత లేనివాడు, మనము కోరినదంతా ఇచ్చే ఏ దోషమూ లేని నా మహోదారుడు ఆ మణివర్ణునిపై కవితలల్లి స్తుతించుటకు రండి" అంటూ ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇









Hindu Blog
Visit
Vibhishana – Story of
Vibhishana in Ramayana an...

MANIVANNAN








NITYASURI
NIRVAHAKUDU

SRIYAHPATI










# THIRUVAIMOZHI 3-9
# SONNAL VIRODHAM





మనం ఎవర్ని స్తుతించినా చివరికి ఆ స్తుతులు ఎవరికి చెందుతాయి?
దానమివ్వడంలో ఔదార్యము ఎలా ఉండాలి?

శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో
తి.మొ.(3-9-6)పాశురంలో "రండి కవులారా! ఈ లోకంలో నిత్యమైన ఐశ్వర్యం కలిగినవారు ఇప్పుడెవరూ లేరు, వెదికాను... మీ శరీరాన్ని శ్రమపెట్టి, చేతులతో పనిచేసి(కష్టించి) జీవించండి.. ఒకవేళ మీయొక్క మధురమైన స్తోత్రములతో మీ ఇష్టదైవాలను స్తుతిస్తే, అది ఉజ్వలమైన కిరీటము ధరించిన నా శ్రియఃపతికే చేరుతుంది" అంటూ హితోపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-9-7)పాశురంలో "తగిన దానం చేత కలిగిన కీర్తికి అవధిలేనివాడు, సాటిలేని వేయి తిరునామములు కలిగిన ఉపకారకుని తప్ప.... మేఘమును పోలిన చేయి(దానంగుణంలో), గొప్ప పర్వతమును పోలిన భుజములు అంటూ భూమియందున్న తృణసమమైన ఒక అల్పుని గురించి అసత్యవచనాలు చెప్పలేను" అంటూ తాను మిగతావారి వలె కాదని సంతృప్తులవుతున్నారు ఆళ్వార్లు.
















PASURAM 6,7

25-10-2021







పరమపదం ఏ విధంగా ఇస్తాడు పరమాత్మ?
ఆరగా-ఆరగా (నిదానంగా) పరమపదం యొక్క ఒక్కో మెట్టు ఎక్కించి, కైంకర్యసుఖాన్నిచ్చే ఆ పరమాత్మను గురించి ఎలా కీర్తిస్తున్నారు ఆళ్వారు?

# THIRUVAIMOZHI 3-9 SONNALVIRODHAM

శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో

తి.మొ.(3-9-8)పాశురంలో "వెదురు కంటె సుందరమైన, పరస్పర సదృశములైన భుజములు కల నప్పిన్నైపిరాట్టికి వల్లభుడైన శ్రీకృష్ణుని సహజమైన గొప్పవైన అవిచ్ఛిన్నమైన అసంఖ్యాకములైన కళ్యాణగుణములను కీర్తిస్తూ జీవితాన్ని గడిపి, శరీరాన్ని వదలిన పిమ్మట ఆ స్వామి పాదద్వంద్వము క్రింద ప్రవేశించాలనే (కైంకర్యార్థమై) అభినివేశం కల నేను... ఈ మాయమనుష్యులను గురించి నా నోట ఏ మాటతో చెప్పగలను? " అంటూ ఉపదేశం మానేసి తమ స్థితిని తెలియచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






NAPPINAI PIRATTI






తి.మొ.(3-9-9)పాశురంలో "ప్రకాశవంతమైన ఐహిక సుఖాన్ని అనుగ్రహించి, నిత్యసూరుల యొక్క దేశమైన పరమపదాన్ని కూడా నువ్వే చూసుకోమని క్రమక్రమంగా మోక్షాన్ని ఇస్తున్నాడు... అఖిలహేయ ప్రత్యనీక కళ్యాణగుణములు కల మహోదారుడు, చక్రధారి, ఉపకారకుడు అయిన స్వామి నా కవిత్వమునకు విషయమై ఉండగా... వాక్కుతో మనుష్యజాతిని కీర్తించుటకు వచ్చిన కవిని కాను" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




CHAKRADARI










RAMAYAN








PASURAM 8, 9




Pinterest Visit

rama returning after 14yrs
















# THIRUVAIMOZHI 3-9 SONNALVIRODHAM



పరమాత్మకి, ఆళ్వార్లకి, తి.మొ.(ప్రబంధానికి), ఈ దశకానికి ఉన్న గొప్పతనమేంటి??!

శొన్నాల్ విరోదమ్ తి.మొ.లో
తి.మొ.(3-9-10)పాశురంలో "ఎడతెగకుండా స్థిరముగా ఉండి అనేకదినములు బాధించుచున్న ఈ శరీరాన్ని వదలి, పోయి, ఏదో ఒక జన్మలోనైనా తనని దర్శించి, ఈ జీవుడు జన్మను పోగొట్టుకోవాలని తలచి,... అమరికతో ఈ లోకాలను సృష్టించే పరమాత్మకు చెందిన కవినయిన నాకు... ఇక మీద ఎన్నడైనా మరొకరి గురించి కవిత్వం చెప్పడం తగునా?" అది తగని పని, నేను సర్వేశ్వరునికి మాత్రమే కవిని అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**PRAMANAM, PRAMEYAM, PRAMATHA**





**PARAMPADAM**

తి.మొ.(3-9-11)పాశురంలో "తగిన గొప్ప కీర్తి కలవాడు, నిత్యసూరినిర్వాహకుడు, సర్వసులభుడు అయిన శ్రీకృష్ణపరమాత్మ గురించి.. తగిన అపరిమితమైన గుణములు కలవారు, అందమైన తిరుకురుకాపురి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన... తగిన గొప్పదైన కవితాలక్షణాలు కల వేయిపాశురములలో... అనురూపమైన అధికమైన సాటిలేని కీర్తిగల ఈ పది పాశురాలు సేవించినవారికి జన్మము లేదు " అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇‍♀️

**PASURAM 10, 11**









**KANNAN**



















**29-10-2021**

# 3-10 శస్త్రమ్ పలపల

# BOMMALA NALAIRAM





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA









3-10
SANMAMPALALA

PADMAJA AMMA
GARIKI
DASOHAM





ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

*1. శన్మం పల పల శెయిదు వెళిప్పట్టు । శంగొడు శక్కరం విల్ ।
ఒణ్మై ఉడైయ ఉలక్కై యొళ్ వాళ్ । తండు కొండు పుళ్ళూరుందు ॥ ఉలగిల్
వన్మై ఉడైయ అరక్క రై(ర్) । అశురరై మాళ ప్పడై పొరుద ।
నన్మై ఉడై అవన్ శీర్ పరవర పెర్ట్రు । నానోర్ కురై విలనే ॥ (2) 3220
2. కురై విర్ట్రుడం కడల్ కోళ్ అరవు ఏరి । తన్ కోల శెం తామరై క్కణ్ ।
ఉరై పవన్ బోల ఓర్ యోగు పుణరంద । ఒళి మణివణ్ణన్ కణ్ణన్ ॥
కరై అణి మూక్కు డై ప్పుళ్ళై క్కడావి । అశురరై కాయంద అమ్మాన్ ।
నిరై పుగజ్* ఏత్తియుం పాడియుం ఆడియుం । యానొరు ముట్టిలనే ॥
3. ముట్టిల్ పల్ పోగత్తు ఒరు తని నాయగన్ । మూవులగుక్కు ఉరియ ।
కట్టియై తేనై అముదై । నల్ పాలై క్కనియై కరుంబు తన్నై ॥
మట్టు అవిజ్* తణ్ణం తుజా*య్ ముడియానై వణంగి । అవన్ తిరత్తు
ప్పట్ట పిన్నై । ఇరై యాగిలుం । యాన్ ఎన్ మనత్తు ప్పరివిలనే ॥
4. పరివిన్రి వాణనై కాత్తుమెన్రు । అన్రు పడై యొడుం వందు ఎదిరింద ।
తిరిపురం శెర్ట్ర వనుం మగనుం । పిన్నుం అంగియుం పోర్ తొలైయ ॥
పొరు శిరై ప్పుళ్ళై క్కడావియ । మాయనై ఆయనై పొన్ శక్కరత్తు
అరియినై । అచ్చుదనై పర్ట్రి । యానిరై ఏనుం ఇడరిలనే ॥


5. ఇడరిన్రియే ఒరునాళ్ ఒరుపోజ్* దిల్ । ఎల్లా ఉలగుం కజి*య ।
పడర్ పుగజ్* పార్తనుం వైదికనుం । ఉడన్ ఏరత్తిణ్ తేర్ క్కడవి ॥
శుడర్ ఒళియాయ్ నిన్ర తన్ను డై చోదియిల్ । వైదికన్ పిళ్ళైగళై ।
ఉడలొడుం కొండు కొడుత్తు అవనై పర్ట్రి । ఒన్రుం తుయరిలనే ॥
6. తుయరిల్ శుడరొళి తన్ను డై చ్చోది । నిన్ర వణ్ణం నిర్కవే ।
తుయరిల్ మలియుం మనిశర్ పిరవియిల్ తోన్రి । క్కణ్ కాణ వందు ॥
తుయరంగళ్ శెయిదు తన్ దైవనిలై । ఉలగిల్ పుగ ఉయిక్కుం అమ్మాన్ ।
తుయరమిల్ శీర్ కణ్ణన్ మాయన్ పుగజ్* తుర్ట్ర । యానోర్ తున్బం ఇలేనే ॥
7. తున్ బముం ఇన్ బముం ఆగియ । శెయ్ వినైయాయ్ ఉలగంగుళు మాయ్ ।
ఇన్బమిల్ వెం నరకాగి । ఇనియ నల్వాన్ శువర్గం గళుమాయ్ ॥
మన్ పల్ ఉయర్ గళుమాగి । పలపల మాయ మయక్కు క్కళాళ్ ।
ఇన్బురుం ఇవ్విళై యాట్టు ఉడైయానై పెర్ట్రు । ఏదుం అల్లల్ ఇలనే ॥
8. అల్లలిల్ ఇన్బం అళ విరందు ఎంగుం । అజ*గు అమర్ శూజ్* ఒళియన్ ।
అల్లిమలర్ మగళ్ పోగ మయక్కు క్కళ్ ఆగియుం । నిర్కుం అమ్మాన్ ॥
ఎల్లైయిల్ జ్ఞానత్తన్ జ్ఞాన మహదే కొండు । ఎల్లా క్కరు మంగళుం శెయ్ ।
ఎల్లైయిల్ మాయనై క్కణ్ణనై తాళ్ పర్ట్రి । యానోర్ తుక్కమిలనే ॥
9. తుక్కమిల్ జ్ఞాన చ్చుడ రొళిమూర్తి । తుజా*య లంగళ్ పెరుమాన్ ।
మిక్క పల్ మాయంగళాల్ వికిర్ దం శెయిదు । వేండుం ఉరువు కొండు ॥
నక్కపిరానోడు అయన్ ముదలాగ । ఎల్లారుం ఎవైయుం । తన్నుళ్
ఒక్క ఒడుంగ విజుం*గ వల్లానై పెర్ట్రు । ఒన్రుం తళర్వు ఇలనే ॥
10. తళర్విన్రియే ఎన్రు మెంగుం పరంద । తని ముదల్ జ్ఞాన మొన్రాయ్ ।
అలవుడై ఐంబులంగళ్ అరియా వగై యాల్ । అరువాగి నిర్కుం ॥
వలరొళి ఈశనై మూర్తియై । పూదంగళ్ ఐందై ఇరుశుడరై ।
కిళరొళి మాయనై క్కణ్ణనై తాళ్ పర్ట్రి । యాన్ ఎన్రుం కేడిలనే ॥
*11. కేడిల్ విజు* పుగజ్* కేశవనై । కురుగూర్ చడగోపన్ శొన్న ।
పాడల్ ఓరాయి రత్తుళ్ । ఇవైయుం ఒరుపత్తుం పయిర్ట్రి వల్లార్ గట్కు ॥ అవన్
నాడు నగరముం నన్గుడన్ కాణ । నలనిడై ఊర్తి పణ్ణి ।
వీడుం పెరుత్తి త్తన్ మూ ఉలగుక్కుం తరుం । ఒరు నాయగమే ॥ (2) 3230







# THIRUVAIMOZHI 3-10
# SANMAMPALAPALA

పరమాత్మ యొక్క దివ్య తిరుమేని సౌందర్యము, దివ్యాయుధ చేరికను ఆళ్వార్లు ఎలా వర్ణించారు? పరమాత్మ దివ్యావతార చేష్టితములను ఎంత దివ్యంగా అనుభవించి, అనుగ్రహించారో చూద్దామా!?




శన్మమ్ పలపల తి.మొ.లో
అవతారిక: ఈ తి.మొ.లో పరమాత్మ తన అవతారాలలోని దివ్యచేష్టితములను, తిరుమేని సౌందర్యాన్ని, అలంకారపు అమరికను, దివ్యాయుధ చేరిక అందాన్ని, తన యొక్క అఘటిత ఘటనా సామర్ధ్యాన్ని అనుభవింప చేసేసరికి తృప్తులైన ఆళ్వార్లు తనకే లోటూ లేదంటున్నారు.

తి.మొ.(3-10-1)పాశురంలో "అనేక అవతారాలుగా ఆవిర్భవించి, అందమైన- ప్రకాశవంతమైన- జ్ఞానము కల.. పాఞ్చజన్యమనే శంఖము, సుదర్శనమనే చక్రము, శార్ఙ్గమనే విల్లు, నందకమనే ఖడ్గము, కౌమోదకి అనే గదను స్వీకరించి, గరుడారూఢుడై.. లోకంలో ఉన్న క్రౌర్యము కల రాక్షసులను, అసురులను నశించునట్లు ఆ ఆయుధములచేత యుద్ధము చేసినవాడును, మంచితనము కల శ్రియఃపతి యొక్క కళ్యాణగుణములు కీర్తించే భాగ్యన్ని పొందిన నేను ఒక్క కొరత లేనివాడను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-10-2)పాశురంలో "లోటులేని (నిండైన) విశాలమైన క్షీరసాగరమందు దివ్య తేజస్సు కల ఆదిశేషుని అధిరోహించి, తనయొక్క అందమైన ఎర్రని తామరలను పోలిన తిరునేత్రములతో యోగనిద్రను పొందినవాడు, ప్రకాశవంతమైన నీలమణి వంటి వర్ణము కలవాడు, సర్వసులభుడైన కణ్ణన్... ముక్కుపై అందమైన మచ్చ కల గరుడుని నడిపించుకొని, అసురులను నశింపచేసిన సర్వాధికుడైన స్వామియొక్క సంపూర్ణమైన కీర్తిని స్తుతించి, గానము చేసి, నృత్యం చేసే నేను ఒక్క ప్రతిబంధకము లేనివాడను" అంటూ సంతృప్తులవుతున్నారు ఆళ్వార్లు.




## AVATHARIKA, PASURAM 1,2

## 1-11-2021








బాణాసురునికి అభయమిచ్చినది ఎవరు? చివరికి ఏమైంది??
ఆశ్రితులను రక్షించేది ఎవరు? మనకు అసలైన రక్షకులెవరు??!!

**THIRUVAIMOZHI 3-10 SANMAMPALA**

శన్మమ్ పలపల తి.మొ.లో
తి.మొ.(3-10-3)పాశురంలో "ప్రతిబంధకములు లేని అనేక విధములైన భోగములు కల సాటిలేని ముఖ్య కారణభూతుడు, ముల్లోకాలకీ తగినవాడు, విలక్షణమైన పటికబెల్లం- తేనె- అమృతము- పాలు- పక్వఫలము- చెరకు అయినవాడు, తేనె స్రవించే చల్లని అందమైన తులసిని కిరీటంగా ధరించిన స్వామికి నమస్కరించి, ఆయన వద్దకు చేరిన తర్వాత నేను నా మనసులో కొంచెమైనా దుఃఖము లేనివాడినయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



Digital Amar Chitra Katha
Aniruddha
Visit




**BANASURA VADH**



**KSHEERABDHI MADANAM**





తి.మొ.(3-10-4)పాశురంలో "శ్రమలేకుండా బాణాసురుని కాపాడుతానని, ఆనాడు ఆయుధములతో వచ్చి ఎదిరించిన త్రిపురాసుర సంహారి అయిన రుద్రుడును, వాని కుమారుడైన కుమారస్వామియును మరియు అగ్ని కూడా యుద్ధమందు ఓడిపోవునట్లు యుద్ధము చేయుచున్న... రెక్కలు కల గరుడుని నడిపించిన ఆశ్చర్యభూతుడు, గొల్లవాడు స్పృహణీయమైన చక్రాయుధము ధరించినవాడు, శత్రువులను జయించినవాడు, (ఆశ్రితులను విడువని) అచ్యుతుడు అయిన స్వామిని పొందిన నేను కొంచెమైనను దుఃఖమును లేనివాడను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.

**ACHYUTHA**












**PASURAM 3, 4**


















# THIRUVAIMOZHI 3-10 SANMAMPALAPALA


బ్రాహ్మణపుత్రులు పుట్టగానే ఎలా మరణిస్తున్నారు?
ఏమౌతున్నారు??
శ్రీకృష్ణ పరమాత్మ యొక్క అఘటితఘటనాసామర్థ్యం,
సౌలభ్యం తెలిపే పాశురాలను సేవిద్దామా!



PASURAM 5 ,6

శన్మమ్ పలపల తి.మొ.లో
తి.మొ.(3-10-5)పాశురంలో "శ్రమ లేకుండా ఒకేరోజు ఒకేసమయంలో సమస్తలోకాలను దాటి, విస్తారమైన కీర్తి కల అర్జునుడు, వైదిక బ్రాహ్మణుడు తనతో కలసి రథమును అధిరోహించగా ధృఢమైన రథాన్ని నడిపి, తన నివాసస్థలమైన పరమపదములో ఉన్న బ్రాహ్మణపుత్రులను శరీరంతో కూడా తీసుకువచ్చి ఇచ్చినవానిని(కణ్ణన్ ను) ఆశ్రయించి, ఏమాత్రమూ దుఃఖము లేనివాడను అయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-10-6)పాశురంలో "దోషమే లేని ప్రకాశవంతమైన తన నిరవధికతేజోరూప దివ్య మఙ్గళతిరుమేని ఉండగా.. దుఃఖములోనే మగ్గుతున్న మనుష్యుల యొక్క జన్మమందు మన కంటికి కనపడే విధంగా వచ్చి అవతరించి, (ఆశ్రితుల శత్రువులకు) బాధను కలుగచేసి, తనయొక్క ఈశ్వరత్వమును లోకమందు ప్రకాశింప చేస్తున్న స్వామి, అఖిలహేయ ప్రత్యనీక కళ్యాణగుణాకరుడు, ఆశ్చర్యభూతుడు అయిన శ్రీకృష్ణపరమాత్మ యొక్క కీర్తిని అనుభవించిన నేను ఏవిధమైన దుఃఖమూ లేనివాడను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.














# THIRUVAIMOZHI 3-10 SANMAMPALAPALA

**PASURAM 7,8**

**10-11-2021**

ఎవరిని ఆశ్రయిస్తే దుఃఖమే ఉండదు???
ఎవరు అంతులేని ఆనందము, సౌందర్యము, జ్ఞానము కలవారు?
ఎవరు సృష్టి చేసేవారు??
ఎవరు జగద్రక్షణ చేసేవారు???

శన్మమ్ పలపల తి.మొ.లో
తి.మొ.(3-10-7)పాశురంలో "సుఖదుఃఖాలకు కారణమయ్యే పుణ్య-పాపరూప కర్మలు, లోకములు, సుఖమేలేని క్రూరమైన నరకము, సుఖకరమైన- విలక్షణమైన- శ్రేష్ఠమైన స్వర్గము, నిత్యములై అనేక విధములైన జీవులు... అన్నీ తానే (నిర్వాహకుడు) అయి..
ప్రకృతి సంబంధమైన భ్రమవికారముల చేత సంతోషము పొంది, అదే లీలగా కలవాడైన పరమాత్మను పొంది ఎట్టి దుఃఖము లేనివాడనయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(3-10-8)పాశురంలో "దుఃఖసంబంధమె లెని అంతులేని ఆనందం కలవాడు, అంతటా వ్యాపించి ఉన్న అవయవ సౌందర్యము- లావణ్యము కలవాడు, పుష్పవాసిని అయిన పిరాట్టి సంశ్లేషముచే ఆనందం కలవాడయి ఉన్న స్వామి, అవధిలేని జ్ఞానము కలవాడు, ఆ జ్ఞానంతోనే అన్ని కర్మలను ఆచరించే హద్దులేని ఆశ్చర్య చేష్టితములు చేసేవాడు అయిన శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదములను ఆశ్రయించి, నేను ఒక్క దుఃఖము లేనివాడను అయ్యాను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇‍♀️










THIRUVAIMOZHI 3-10
SANMAMPALALA


ఇది వింటే మాకేంటి అంటారా?!!
ఐతే రండి... ఆళ్వార్లు ఇది విన్నవారికొచ్చే ఫలము ఏమిటో అనుగ్రహిస్తున్నారు...

PASURAM 9




తి.మొ.(3-10-9)పాశురంలో "దుఃఖ స్పర్శలేని జ్ఞానము కలవాడు, అత్యుజ్వలమైన కాంతి స్వరూపుడు, తులసిమాలాలంకృతుడు, గొప్పవాడు, అపరిచ్ఛిన్నమైన అనేక విధములైన ఆశ్చర్యకర చేష్టితములు - విచిత్ర చేష్టితములు చేసి తనకిష్టమైన రూపములను స్వీకరించి... (ప్రళయకాలంలో) దిగంబరుడైన రుద్రుడు, బ్రహ్మ మొదలైన సమస్త చేతనాచేతనములను ఒకేసారి తనలో ఒదిగి ఉండేలా ఉంచుకోగలిగినవాడు అయిన స్వామిని పొంది ఏ తల్లడపాటు లేనివాడినయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

PASURAM 10




తి.మొ.(3-10-10)పాశురంలో "సర్వదేశ, సర్వకాలములయందు శ్రమలేక వ్యాపించి ఉన్నవాడు, అద్వితీయమైన- ప్రాధానకారణమైన- విలక్షణమైన జ్ఞానము కలవాడు, పరిచ్ఛేదములైన పంచేంద్రియములచే అపరిచ్ఛిన్న సూక్ష్మరూపుడు, దివ్యతేజోమయ మఙ్గళవిగ్రహుడు, పంచభూతములు- సూర్యచంద్రులు- వర్ధిల్లు కాంతి- ఆశ్చర్యకర చేష్టితములు కల శ్రీకృష్ణ పరమాత్మ శ్రీపాదములను ఆశ్రయించి... నేను ఎల్లప్పుడూ నాశనము లేనివాడనయ్యాను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(3-10-11)పాశురంలో "దోషము లేని, శ్లాఘ్యమైన కళ్యాణగుణములు కల కేశవుని గురించి తిరుకురుకాపురిలో వేంచేసిన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన గానరూపమైన- అద్వితీయమైన వేయి పాశురములలో సాటిలేని ఈ పది పాశురములు అభ్యసించినవారికి ఆ సర్వేశ్వరుడు పల్లెలు- పట్నాలు కూడా ప్రశంసించే విధంగా, శేషత్వమనే శ్రీవైష్ణవశ్రీ నడుమ నడచునట్లు చేసి, మోక్షమునిచ్చి, తనవైన ముల్లోకములకు నాయకునిగా చేయును" అంటూ ఫలశ్రుతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏🙇‍♀️




PASURAM
9,10,11

11-11-2021

